విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 156 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 26 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 156 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

మళ్లీ జన్మ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా: చంద్రబాబు

కుప్పం: మళ్లీ జన్మ అనేది ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడారు.''నేను ఇక్కడకు వచ్చినా.. రాకున్నా నన్ను ఆదరించారు. ఇప్పటి వరకు నన్ను 8 సార్లు గెలిపించారు. కుప్పం ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. కుప్పం వ్యవహారాలు చూస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ నేతలకు అభినందనలు. మొన్నటి ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించారు. ఈ ఎన్నిక ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరగరాయబోతున్నాం.అహంకారంతో విర్రవీగితే.. ప్రజాస్వామ్యంలో వైకాపాకు పట్టిన గతే పడుతుందని ప్రజలు నిరూపించారు. నా రాజకీయాలకు కుప్పం నియోజకవర్గం ప్రయోగశాల. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే కుప్పంను ఎంచుకున్నా. చిత్తూరు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తా. మొన్నటి ఎన్నికల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కేబినెట్‌లో 8మంది బీసీలకు అవకాశం కల్పించాం. వైకాపా పాలన పీడకల.. అలాంటిది

ఎప్పుడూ చూడలేదు. వైకాపా ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలు అసహ్యించుకున్నారు. ఏ తప్పూ చేయకున్నా 30 మంది కార్యకర్తలను జైల్లో పెట్టారు. కుప్పం ప్రశాంతమైన స్థలం.. ఇక్కడ హింసకు చోటు లేదు. కుప్పంలో రౌడీయిజం చేసేవారికి అదే కడపటి రోజు.. జాగ్రత్త" అని చంద్రబాబు హెచ్చరించారు.

ఇవాళ్టి నుంచే అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నా..

ఐదేళ్లుగా కుప్పంలో ఎలాంటి అభివృద్ధీ లేదని.. అభివృద్ధి పనులు ఇవాళ్టి నుంచే ప్రారంభిస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. " నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో తాగునీరు, డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. అన్ని గ్రామాలకు కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇస్తాం. అన్ని గ్రామాలు, పంట పొలాల వద్దకు రోడ్లు వేస్తాం. హంద్రీ-నీవా కాలువను ఇప్పుడే పరిశీలించా. కుప్పంలోని నాలుగు మండలాలను ఆదర్శపట్టణాలుగా అభివృద్ధి చేస్తాం. వీలైనంత తొందరలోనే కుప్పంకు విమానాశ్రయం వస్తుంది. స్థానిక ఉత్పత్తులను కుప్పం నుంచి ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు పంపిస్తాం.ఇంటికి రెండు ఆవులు ఇస్తే ఆరోజు నన్ను ఎగతాళి చేశారు. కుప్పంలో ప్రస్తుతం 4లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి... 10లక్షల లీటర్లకు చేరేలా చూస్తాం. పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తాం. తేనె ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు చేపడతాం. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తాం. ఏ కుటుంబంలోనూ పేదరికం ఉండకూడదన్నదే నా ఆశయం. కుప్పం బస్టాండ్, డిపో రూపురేఖలు మార్చి.. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తాం. మల్లన్న, రాళ్లమణుగూరును మండలాలు చేస్తాం. కుప్పం భవిష్యత్‌లో రైల్వే జంక్షన్‌లా మారే అవకాశముంది. వి.కోట-పలమనేరు రోడ్డును నాలుగులేన్లుగా మార్చాలి. ఫోర్ లేన్ రోడ్డు వేస్తే బెంగళూరుకు గంటలోనే వెళ్లొచ్చు" అని చంద్రబాబు తెలిపారు.

ఎంపీగా రాహుల్ గాంధీ ప్రమాణం

దిల్లీ: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు కూడా ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. సభ్యులతో ప్రమాణం చేయించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. రాజ్యాంగం చిరు పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఆంగ్లంలో ఆయన ప్రమాణ స్వీకారం పూర్తిచేశారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన రెండు స్థానా ల్లో పోటీ చేసి విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో వయనాడ్ స్థానాన్ని వదులుకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమం లోనే కేరళలోని వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామాను స్పీకర్ సోమవారం ఆమోదించారు. దీంతో నేడు ఆయన రాయ్‌బరేలీ (యూపీ) ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు.నేటితో సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తి కానుంది. బుధవారం (జూన్ 26న) స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఈ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా భాజపా నేత ఓం బిర్లా, ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె.సు రేశ్ పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. నామినేషన్ ఉపసం హరించుకునేందుకు ఈ సాయంత్రం వరకు గడువు ఉంది. ఆలోపు విపక్షాలు వెనక్కి తగ్గకపోతే రేపు ఉదయం 11 గంటలకు స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహిస్తారు.

మంత్రులూ ఇక ఆదాయపు పన్ను చెల్లించాల్సిందే..!

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని భాజపా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మంత్రులు ఇకపై సొంతంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సిందేనని సీఎం మోహన్ యాదవ్ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వమే ఆ భారాన్ని భరిస్తూ వస్తోంది. 1972 నుంచి ఈ నిబంధన అమల్లో ఉంది. మంత్రులకు చెల్లించే జీతం, ఇతర భత్యాలపై రాష్ట్ర ప్రభుత్వమే వారి తరపున ఆదాయపు పన్ను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో దాదాపు 52 ఏళ్ల తర్వాత ఈ

నిబంధనకు కేబినెట్ చరమగీతం పాడింది.కేబినెట్ సమావేశంలో మంత్రి కైలాష్ విజయ వర్గీయ ఈ అంశాన్ని లేవనెత్తగా.. మంత్రులు సొంతంగానే ఆదాయపు పన్ను చెల్లించాలని సీఎం మోహన్ యాదవ్ సూచించారు. ఇందుకు కేబినెట్‌లో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. మధ్యప్రదేశ్ సర్కారు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంత్రులు, అధికారులు సొంతంగానే విద్యుత్ బిల్లులు చెల్లించాలని అస్సాంలోని హిమంత బిశ్వశర్మ సర్కారు నిర్ణయం తీసుకున్న కొద్ది రోజులకే మధ్యప్రదేశ్ సర్కారు నుంచి ఈ నిర్ణయం వెలువడడం గమనార్హం.

కేజ్రీవాల్‌కు దక్కని ఊరట.. బెయిల్‌పై హైకోర్టు స్టే

దిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో బెయిల్‌పై దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు దిల్లీ హైకోర్టులో ఊరట దక్కలేదు.ట్రయల్ కోర్టు మంజూరుచేసిన బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకోవడంలో ట్రయల్ కోర్టు విఫలమైందని, బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునేటప్పుడు పూర్తిస్థాయిలో ఆలోచన చేయలేదని పేర్కొంది. బెయిల్‌పై విచారణ సమయంలో ఈడీకి తగిన అవకాశం ఇవ్వాల్సిందని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ ప్రస్తుతానికి తిహాడ్ జైలుకే పరిమితం కావాల్సి ఉంటుంది.ఈ కేసులో కేజ్రీవాల్‌కు సాధారణ బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్ కోర్టు గురువారం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే.. ట్రయల్ కోర్టు తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపిస్తూ ఈడీ దిల్లీ హైకోర్టుకు వెళ్లింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. దీన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. అయితే.. హైకోర్టు నిర్ణయం వెలువడ్డాకే తమ తీర్పు ఉంటుందని.. అప్పటివరకు వేచి ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం సూచించింది. జూన్ 26న దీనిపై విచారణ చేపడతామని తెలిపింది.

స్పీకర్‌కు వైఎస్ జగన్ లేఖ

అమరావతి :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుకి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపో వడంపై ఆయన తన లేఖ ద్వారా అసహనం వ్యక్తం చేశారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ కు జగన్ తను రాసిన లేఖలో మంత్రుల తర్వాత తనతో ప్రమాణస్వీకారం చేయించడం పద్ధతులకు విరుద్ధమని పేర్కొన్నా రు.

ప్రతిపక్ష హోదాపై జగన్ లేఖ : ప్రతిపక్ష నాయకుడు హోదా ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించుకున్నట్టున్నారు. అందులో భాగంగానే తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10 శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని దానిని ఇప్పటివరకు ఎవరు పాటించలేదని జగన్ తెలిపారు.

చచ్చే దాకా కొట్టాలన్న స్పీకర్ మాటలు : పార్లమెంటులో కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ ఎప్పుడూ ఈ నిబంధనను పాటించలేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని చేపట్టిన టిడిపి అధికార కూటమి, స్పీకర్ ఇప్పటికే తన పట్ల శత్రుత్వా న్ని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన మాటలు వీడియోల ద్వారా బయటపడ్డాయని పేర్కొన్న వైయస్ జగన్ ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీలో తన గొంతు విప్పే పరిస్థితులు కనిపించడం లేదన్నారు.

వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అభ్యర్థన : ప్రతిపక్ష హోదాతోనే బలంగా తమ వాయిస్ ను వినిపించే అవకాశం ఉ ంటుందని, ప్రజా సమస్యల కోసం తాము అప్పుడు మాట్లాడగలుగుతామని జగన్ తెలిపారు. ప్రతిపక్ష పార్టీ హోదాతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్య లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అంశాలను దృష్టిలో ఉ ంచుకొని లేఖను పరిశీలించాలని తాను కోరుతున్నానని జగన్ స్పీకర్ కు రాసిన లేఖలో వెల్లడించారు.

జగన్ రాసిన లేఖకు స్పీకర్ స్పందిస్తారా?: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విపక్షంలో ఎక్కువ సీట్లు కలిగి ఉన్నది కాబట్టి ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిన అవసరాన్ని జగన్ ఈ లేఖ ద్వారా స్పష్టం చేశారు. మరి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జగన్ రాసిన లేఖపైన ఏ విధంగా స్పందిస్తారు? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే అంశం పైన ఏం సమాధానం చెబుతారు అనేది తెలియాల్సి ఉంది.

నిరాశకు గురికావొద్దు.. అతి త్వరలోనే మళ్లీ టెట్: లోకేశ్

విజయవాడ: ఏపీ టెట్ ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ పరీక్షల్లో క్వాలిఫై అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీకి టెట్ అర్హత, 20శాతం వెయిటేజీ ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా 2.35లక్షల మందికి పైగా అభ్యర్థులు ఎంతో ఆతృతగా ఈ ఫలితాల కోసం ఎదురు చూశారని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీకి సన్నద్ధమవుతున్న అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ టెట్‌లో అర్హత సాధించని వారు నిరాశకు గురికావొద్దని 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. వీరంతా.. కొత్తగా బీఈడీ, డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు అతి త్వరలోనే నిర్వహించబోయే టెట్‌కు, మెగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవచ్చని లోకేశ్ సూచించారు.

ఏపీ టెట్‌లో 58.4శాతం ఉత్తీర్ణత నమోదు

ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు నిర్వహించిన టెట్‌కు 2,35,907 మంది (88.90%) రాశారు. రెండు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలో 1,37,904 మంది (58.4శాతం) మాత్రమే అర్హత సాధించినట్లు అదికారులు వెల్లడించారు. పేపర్

-1A (ఎస్జీటీ రెగ్యులర్)కు 1,13,296 మంది హాజరు కాగా.. 78,142 మంది (66.32శాతం) అర్హత సాధించారు. అలాగే, పేపర్ -1B (ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1700 మంది దరఖాస్తు చేసుకోగా.. 790మంది (46.47శాతం) క్వాలిఫై అయ్యారు. పేపర్ 2A(ఎస్ఏ రెగ్యులర్)కు 1,19,500 మంది హాజరు కాగా.. వీరిలో 60,846 మంది (50.96శాతం) మాత్రమే క్వాలిఫై అయ్యారు. పేపర్ -2B (ఎస్ఏ స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1,411 మంది హాజరు కాగా.. 1,125మంది (79.73శాతం) అర్హత సాధించినట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు.

స్థలం కబ్జా చేసిన వైకాపా కార్పొరేటర్.. బాధితుల ఆత్మహత్యాయత్నం

అమరావతి: వైకాపా కార్పొరేటర్ తమ భూమిని కబ్జా చేశారని, న్యాయం చేయాలంటూ ఓ జంట ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యకు యత్నించింది.బాధితుల కథనం ప్రకారం.. రాజమహేంద్రవరానికి చెందిన దంపతులకు నగరంలో 1200 గజాల స్థలం ఉంది. దానిని వైకాపాకు చెందిన మహిళా కార్పొరేటర్ కబ్జా చేశారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆయన కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న ఓ భవనంపైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించడంతో పోలీసులు వెంటనే స్పందించి వారిని కాపాడారు.

చరిత్రలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నిక.. అభ్యర్థిని నిలబెట్టిన ఇండియా కూటమి

దిల్లీ: 18వ లోక్‌సభ స్పీకర్ ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఎప్పటిలాగే సభాపతి పదవిని ఏకగ్రీవం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నించినా విపక్షాలతో ఏకాభిప్రాయం కుదరలేదు.డిప్యూటీ స్పీకర్ పదవి దక్కకపోవడంతో సభాపతి స్థానానికి ఇండియా కూటమి పోటీపడుతోంది. దీంతో స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఈ స్థానం కోసం ఎన్డీయే తరఫున ఓం బిర్లా నామినేషన్ వేయగా.. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ బరిలో నిలిచారు.వాస్తవానికి సభాపతి పదవిని అధికార పక్షం,ఉప సభాపతి పదవిని విపక్షం చేపట్టడం ఆనవాయితీగా వస్తుం డగా.. గత హయాంలో డిప్యూటీ స్పీకర్ లేకుండానే సభలు నడిచాయి. అయితే, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలతో దిగువ సభలో తమ బలాన్ని పెంచుకున్న ప్రతిపక్షాలు ఈసారి ఉప సభాపతి పదవికి పట్టుబట్టాయి. స్పీకర్ పదవి అధికార పక్షం తీసుకుంటే.. డిప్యూటీ స్థానాన్ని తమకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. లేదంటే సభాపతి పదవికి తాము అభ్యర్థిని నిలబెడతామని హెచ్చరించాయి.ఈ క్రమంలోనే కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను భాజపా రంగంలోకి దించింది. ఈ ఉదయం నుంచి ఆయన మల్లికార్జున్ ఖర్గే, ఎంకే స్టాలిన్ సహా పలువురు ఇండియా కూటమి నేతలతో వరుస చర్చలు జరిపారు. స్పీకర్ పదవి ఏకగ్రీవమయ్యే సంప్రదా యాన్ని కొనసాగిద్దామని, అందుకు సహకరించాలని కోరారు. ఇందుకు ప్రతిపక్షాలు అంగీకరించినప్పటికీ.. ఉప సభాపతి పదవి కావాలన్న డిమాండ్ మళ్లీ ముందుంచాయి. కానీ, దీనికి ఎన్డీయే సర్కారు సమ్మతిం చలేదు. దీంతో ప్రతిపక్షాలు పోటీకి దిగాయి. నామినేషన్ గడువు ముగియ డానికి కేవలం కొన్ని నిమిషాల ముందు ఎన్డీయే, ఇండియా కూటమి అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించారు. ఫలితంగా స్పీకర్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. బుధవారం (జూన్ 26) ఈ ఎన్నిక నిర్వహించనున్నారు.

1946 తర్వాత మళ్లీ ఇప్పుడే..

స్వాతంత్ర్యానికి పూర్వం.. 1925 ఆగస్టు 24న అప్పటి 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ'కి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత అదే పార్లమెంటుగా మారింది. ఆ ఎన్నికల్లో టి.రంగాచారియార్‌పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్‌భాయ్ జె.పటేల్ స్పీకర్‌గా నెగ్గారు. కేవలం రెండు ఓట్ల (58-56) తేడాతో విజయం సాధించారు. 1925 - 1946 మధ్య ఆరుసార్లు సభాపతి పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి. చిట్టచివరిగా 1946లో ఎన్నికైన కాంగ్రెస్ నేత జి.వి.మౌలాంకర్.. ఆ తర్వాత తాత్కాలిక పార్లమెంటుకు కూడా స్పీకర్‌గా కొన్నాళ్లు కొనసాగారు.1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. 1956లో మౌలంకర్ మరణంతో ఉప సభాపతిగా ఉన్న అయ్యంగార్.. స్పీకర్ అయ్యారు. ఆ తర్వాత 1957లో రెండో సాధారణ ఎన్నికల తర్వాత కూడా స్పీకర్‌గా నియమితులయ్యారు.

సజ్జల రామకృష్ణారెడ్డిపై సీఐడీకి ఫిర్యాదు

నెల్లూరు: వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులపై సీఐడీకి ఫిర్యాదు అందింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన గనుల యజమాని బద్రీనాథ్ సీఐడీ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు.సజ్జల రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో గనులు దోచేశారని ఆరోపించారు."సజ్జల అనుచరులు శ్రీకాంత్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి దౌర్జన్యం చేశారు. అదూరు శ్రీచరణ్, కృష్ణయ్యను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు. సైదాపురం మండలం జోగుపల్లిలో మాకు 240 ఎకరాలు ఉంది. అక్కడ 8 గనులు ఉన్నాయి. రెండేళ్లుగా మా పొలాల్లోని గనులను అక్రమంగా దోచేశారు. 500 నుంచి 800 కోట్ల టన్నులు తవ్వేసి రూ.వేలకోట్లు దోచుకున్నారు. లక్షల టన్నుల క్వార్జ్‌ను మార్కెట్‌లో అక్రమంగా విక్రయించారు. దీనిపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారు" అని సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో బద్రీనాథ్ పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు

జిల్లా కలక్టర్ కు ఆత్మీయ వీడ్కోలు

రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 25 : అధికారుల సహకారంతోనే 16 నెలలపాటు జిల్లా అభివృద్ధికి మంచిగా పనిచేసే అవకాశం లభించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆత్మీయ వీడ్కోల సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశం మందిరంలో జరిగింది. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు కలిసి దుశాలువలు కప్పి పుష్ప మాలలతో ఘనంగా సన్మానించారు. బహుమతులు, జ్ఞాపికలు, పుష్పకిరీటంతో ఆయనను సత్కరించారు. అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతమంది పేదలకు సహాయం చేశామనే అంశమే ఉద్యోగంలో సంతృప్తినిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎవరికి హాని చేయవద్దు, ఎవరిని ఇబ్బంది పెట్టరాదని అధికారులకు ఆయన సూచించారు. మీరు పని చేసే ప్రాంతంలో ప్రతి అంశాన్ని అవగాహన చేసుకుంటే మీ విధులు సులభతరం అవుతుందన్నారు. అదే సమయంలో అక్రమాలు పూర్తిగా ఆరికట్టగలమన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఇద్దరూ సోదర భావంతోనే అన్నింటిలోనూ నాకు సహకరించారని అభినందించారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు జిల్లాకు ఒక వనరుగా నిలిచారని కితాబిచ్చారు. అందువలనే బాపట్లలో సాధారణ ఎన్నికలు సమర్థంగా నిర్వహించామన్నారు. బాపట్ల జిల్లాలోని అధికారులంతా కుటుంబ సభ్యులుగానే మెలగడం, పనిచేసిన తీరు మరువలేనిదని చెప్పారు. మీ పరిధిలో ఉన్న పేద ప్రజలకు ఖచ్చితంగా సేవ చేయాలనే తాత్పర్యం కలిగి ఉండాలన్నారు. 2008లో కడప జిల్లాలో ఆర్డీవో గా పని చేసినప్పటి నుంచి సాధించిన విజయాలను ఆయన వివరించారు. సిసిఎల్ఏ లో పిడిసీఎంఆర్ గా పని చేసినప్పటి నుంచి ఈ క్రాప్ విధానం ప్రవేశ పెట్టడం, ల్యాండ్ రికార్డ్స్ ను మీ భూమి పోర్టల్ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. భూమిని జియోట్యాగ్ చేసే సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టామని, అప్పట్లో మన దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు. క్లిష్టమైన పరిస్థితిలోనూ ఎన్నికలు సమర్థంగా నిర్వహించిన మంచి అధికారి, నాయకుడిగా జిల్లా కలెక్టర్ నిలిచారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. చిన్న సమస్యలు, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికలు జయప్రదంగా నిర్వహించారన్నారు. ముందుగా ఎదురయ్యే సంఘటనలు, పరిస్థితుల వలన సమస్యలు ఉత్పన్నం గాకుండా సూక్ష్మ ప్రణాళికతో పనిచేశారని వివరించారు. నియమ నిబంధనలను జిల్లా కలెక్టర్ పక్కాగా అమలు చేయడం, ప్రతి అంశంపై అవగాహన, పట్టు ఉండడంతోనే ఎన్నికలు సజావుగా సాగాయన్నారు. బాపట్లలో మంచి పేరు సంపాదించారని, అలాగే కర్నూలు జిల్లాలోనూ మంచి పేరు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శ్రమించే తత్వం, ముందు చూపు, సూక్ష్మ ప్రణాళికతో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సమర్థంగా పనిచేశారని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. పరిపాలన వ్యవస్థకు మార్గ నిర్దేశం చేయడం, వ్యవస్థతో చక్కగా పనిచేయించడం వంటి నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తిగా నిలిచారన్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లారని ప్రశంసించారు. అన్ని అంశాలు, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉండడంతో అన్ని రంగాలలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 5వ స్థానంలో నిలిచిందని వివరించారు. గడిచిన మూడేళ్లు జిల్లా కలెక్టర్ తో పని చేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. ముఖ్యంగా మానవ వనరులు సద్వినియోగం చేసుకోవడం, అధికారులు, ఉద్యోగులకు బాధ్యతలు కేటాయించే అంశం మేనేజ్మెంట్ చేయడం అభినందనీయమన్నారు. మంచి విలువలతో పనిచేశారని, ఎన్నికలలోనూ ఇతర జిల్లాలకంటే బాపట్ల ఉత్తమ జిల్లాగా నిలిచేలా సేవలందించారన్నారు. బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ వీడ్కోల సన్మాన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన వినతి పత్రాలు ఇవ్వాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 25 : ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడినటువంటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని వాటి పరిష్కారం కొరకు ఈనెల 27వ తేదీ నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలు వినతి పత్రాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు 20 వేలు ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషి చేయాలని పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు వడ్డీలేకుండా 3 లక్షల వరకు పావలా వడ్డీతో 5 లక్షల వరకు ఇవ్వాలని. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ చేపట్టి వారికి రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద ఉన్న ప్రధాన కాలువలు, మేజర్, మైనర్ కాలువలతోపాటు డెల్టా ప్రాంతాల్లోని మురుగు నీటి కాలువుల మరమ్మత్తులు వెంటనే చేపట్టి రైతాంగానికి సాగునీరు అందించాలని గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి చెల్లించాల్సిన నిధుల బకాయిల పై శ్వేతపత్రం విడుదల చేయాలని గత రబీ కాలంలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయిలను రైతాంగానికి వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతాంగానికి ఉరితాలుగా తయారైన స్మార్ట్ మీటర్ల ను వెంటనే రద్దు చేయాలి. శాసనసభా సమావేశాలలో లాండ్ ట్రైటిలింగ్ యాక్టు రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని ఖరీఫ్ సాగుకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు, వరి, వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90% సబ్సిడీపై ఇచ్చి రైతాంగానికి ఆదుకోవాలని వ్యవసాయానికి అవసరమైన ఎద్దులు, బండ్లు, నాగలి తదితర పనిముట్ల కొనుగోలుపై 50 శాతం సబ్సిడీ తో అందించాలని. ట్రాక్టర్లకు 50 శాతం సబ్సిడీపై డీజిల్ సరఫరా చేయించాలని. కల్తీ విత్తనాలను అరికట్టి కల్తీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొనేలా చట్టంలో మార్పులు తెచ్చి కల్తీ విత్తనాలతో మోసపోతున్న రైతులను ఆదుకోవాలని. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని. వర్షాకాలం ప్రారంభమైనందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం యుద్ధప్రాతిపధికన చేపట్టాలి.

పొగాకు రైతులు పండించిన అదనపు పొగాకుకు పెనాల్టీ విధించే ఆలోచనను విరమించుకోవాలని. అటవీ జంతువుల దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు 15 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 5లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని. అలాగే నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు 30 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు 75 వేలు, ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని. గత సంవత్సరం రబీ కాలంలో కరువు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించడానికి కృషి చేయాలని. పంటల భీమా నిధులు విడుదల చేయాలి. గత తెలుగుదేశ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ 4,5 విడతల బకాయిల అనంతరం వచ్చిన జగనోహ్మన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లించలేదు. రాష్ట్రంలో మరల నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం 4,5 విడుతల రుణమాఫీ నిధులను విడుదల చేసే ఆలోచన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు, కౌలు రైతుల సాగు సాయం ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాలి. రాష్ట్రంలో అప్పుల భారీన పడిన రైతు, కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలు రద్దు చేసే వారిని ఆదుకోవాలని. ప్రకృతి వ్యవసాయంలో గౌరవ వేతనం పొందే కార్యకర్తల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని. రైతులకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగానికి. అనుసంధానం చేయాలని నేషనల్ డ్యామ్ స్టేఫ్టీ కమిటీ నిర్ధారణ మేరకు శ్రీశైలం ప్రాజెక్టు దిగువ భాగంలో పడిన లోతైన గుంతను పూడ్చి డ్యామ్ రక్షణకు చర్యలు చేపట్టాలని అదేవిధంగా రాజంపేట నియోజకవర్గం లో ఇసుకాసుర్ల ధన దాహానికి నీటి పాలైపోయిన అన్నమయ్య ప్రాజెక్టులో నిర్మిత కాల వ్యవధిలో నిర్మించాలని, ప్రాజెక్టు నీటి పాలు కావడానికి కారణమైన వారిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకొని అక్కడి వరద బాధితులను సత్వరమే ఆదుకోవాలని ఇలాంటి డిమాండ్లతో ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేసి రైతాంగ డిమాండ్లతో కూడినటువంటి పత్రాలను తహశీల్దార్ ఇవ్వాలని రాష్ట్ర రైతాంగానికి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో ఉట్లోత్సవం భారీ స్థాయిలో తిలకించిన ప్రజలు

ఆలయ ఆవరణంలో గొప్ప అన్నదాన కార్యక్రమం

రాయల్ జర్నలిజం (రామసముద్రం) జూన్ 25 : రామసముద్రం మండలంలో మినికి గ్రామంలో మినికి బండపై వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేలుకొలుపు అభిషేకం నిర్వహించి నిత్య హోమం తోమాల సేవ ఉంజల సేవ విశేష అలంకరణ చేసిభక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారిని చూసేందుకు మండల నలమూలాల నుంచి నే కాకుండా చిత్తూరు జిల్లా అన్నమయ్య జిల్లా కర్ణాటక నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఆవరణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఉట్ల తిరణాలు నిర్వహించారు. ఈ ఉట్లమాను ఇచ్చేందుకు ఆర్ కొత్తూరు గ్రామ యువత పోటా పోటీ పడ్డారు. ఈ ఉట్ల తిరణాలను తిలకించేందుకు అశేష జనం తరలి వచ్చారు. ఆలయావరణంలో గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మినికి గ్రామ మహిళలు ప్రతి ఒకరు భక్తి శ్రద్ధలతో కలిశారు ఉపవాసాలతో తీసుకువచ్చి ఉట్లమాను దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గ్రామంలో పురవీధుల్లో విహరించారు. స్వామివారికి ఇంటింటా మహిళలు కర్పూర హారతులు పట్టారు. స్వామి వారిని అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు గ్రామస్తులుతదితరులు దర్శించుకున్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మినికి గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంభాన్ని పరామర్శించిన వర్మ

వారికి అండగా ఉంటానని భరోసా

రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 25 : ఉద్యోగం చేసుకోవడం కోసం పోరుగు దేశం వెళ్లి ఉద్యోగ నిర్వహణలో కిరాతకుల చేతుల్లో మృతి చెందిన గోపికృష్ణ కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం తోడుగా ఉంటుందని తాము అందరం అండగా నిలుస్తామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన గోపికృష్ణ అమెరికాలో అగంతుకుల చేతిలో అతి కిరాతకంగా మృతి చెందిన సంగతి తెలుసుకున్న నరేంద్ర వర్మ తక్షణమే ఆ రోజే పార్టీ నాయకులను గోపికృష్ణ నివాసానికి పంపించి మృతుడి తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా నిలుస్తామని ఆమె ఇచ్చారు. రెండు రోజులుగా వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకపోవడంతో బాపట్ల చేరుకున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంగళవారం గోపికృష్ణ నివాసానికి చేరుకొని శోకంద్రంలో ఉన్న తల్లితండ్రులను మనసుకు హత్తుకుని ఓదార్చారు. అమెరికాలో బాపట్ల యువకుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారన్నారు. బాపట్ల నియోజకవర్గం చెందిన వివిధ ప్రాంతాలలో ఉన్న యువత అనేక దేశాలలో ఉద్యోగ అవకాశాలు వెతుక్కుంటూ ఉద్యోగాలు చేసుకుంటున్నారని వారందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉద్యోగాలు చేసుకుంటూ ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఉండాలన్నారు. అమెరికా ప్రభుత్వం గోపికృష్ణ అని హత్య చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు ప్రకటించిందని, మృతుని కుటుంబానికి గోపి కృష్ణ లేని లోటును తీర్చలేమని తమంత బిడ్డలుగా తోడుగా నిలుస్తామని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను బలోపేతం చేయాలని తల్లిదండ్రులకు పిలుపు

భీమవరం,జూన్ 25: మండల పరిషత్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల, మెయిన్ కొవ్వాడ నందు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భీమవరం ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వెంకట రామన్, ఈవోపీఆర్డి జేవీ సోమేశ్వరరావు, గ్రామ పెద్దలు అల్లూరి సాయిదుర్గరాజు, అల్లూరి సుబ్రహ్మణ్యంరాజు, ఎన్ రమేష్ , ఎన్ శ్రీనివాసు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పినిశెట్టి నాగజ్యోతి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు రమణ మరియు శ్రీవల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమవరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉండడం వలన ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని, ఉన్నత విద్యార్హతలు, ఎంతో అనుభవం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని ,

ఎస్పీ కి తమ మొర వినిపించిన స్కాన్ సెంటర్ల యాజమాయం

రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 25 : బాపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ప్రైవేట్ హాస్పిటల్స్ క్లినికల్ లేబరేటరీ స్కానింగ్ సెంటర్స్ యాజమాన్యం మంగళవారం ఎస్పి ను కలిసి సమస్యలపై అర్జీ ఇవ్వటం జరిగింది. గత సంవత్సర కాలంగా బాపట్లలోని నేర చరిత్ర కలిగిన కొంతమంది సభ్యులు ముఠాగా ఏర్పడి మా ప్రైవేట్ హాస్పిటల్స్ ఫిజియోథెరపీ సెంటర్స్ క్లినికల్ ల్యాబ్స్ స్కానింగ్ సెంటర్స్ పైన తప్పుడు కథనాలను వాట్సప్ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ స్వతంత్ర పేపర్స్ నందు ప్రచురిస్తున్నారు. దీనిపై స్థానిక డి ఎం హెచ్ ఓ తగిన చర్యలు తీసుకుంటూ అన్ని విధాల అర్హత కలిగినటువంటి వారికి మాత్రమే ఆయా సంస్థలను నిర్వహించడానికి అనుమతిని ఇస్తున్నారు లేని వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు అయినప్పటికీ స్థానిక నేర చరిత్ర కలిగిన ఈ ముఠా అన్ని పర్మిషన్స్ ఉన్నటువంటి హాస్పిటల్స్ ల్యాబ్ స్కానింగ్ సెంటర్స్ పైన బ్లాక్ మెయిలింగ్ చేస్తూ అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు లేకుంటే ఆయా సంస్థల యొక్క గుడ్ విల్ ని దెబ్బతీస్తున్నారు. ఇటువంటి వారిపై తగిన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ తక్షణమే ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆజ్ఞాపిస్తూ బాపట్లలోని వైద్యరంగంలో సభ్యులందరికీ గట్టి రక్షణ చట్టపరమైన సహకారం ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ బాపట్ల ప్రెసిడెంట్ డాక్టర్ హక్, సెక్రటరీ డాక్టర్ మధు డేవిడ్, బాపట్ల ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు ఇతర యాజమాన్యం పాల్గొన్నారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన వీరబల్లి రామ్మోహన్ రెడ్డి

రాయల్ జర్నలిజం (వీరబల్లి) జూన్ 25 : విజయవాడలోని వెలగపూడిలో ఉన్న సెక్రటేరియట్ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ని వీరబల్లి టిడిపి నాయకులు, వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి(బాబు రెడ్డి) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని, రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మహానాడు సభ విజయవంతం చేయండి

రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లె) జూన్ 25 : అంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపకులు కైపు రామాంజనేయులు ఆదేశాల మేరకు మండలం లో జిల్లా మరియు మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. అలాగే రాష్ట్ర మహా సభ రేపు నెల21.07.2024,కడప వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో జరగబోవు సభ గురించి అందరితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శంకరన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ జె. రెడ్డెప్ప,జిల్లా కో ఆర్డినేటర్,ఇన్చార్జి ఓబులేసు,మహిళా అధ్యక్షురాలు బుజ్జమ్మా,చిన్నమందేం మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, లక్కిరెడ్డిపల్లె మండల నాయకులు కేశవ,శివ మల్లేష్, రామ మోహన్, భాస్కర్,ఆంజనేయులు,రమేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిల్వ ఉన్న ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 25 : నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాపట్ల జిల్లా ఆహార భద్రతా శాక అధికారి దేవరాజ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు మిటాయి దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమం లో పట్టణంలోని రథం బజార్ లో గల క్వాలిటీ స్వీట్స్ అనే ఒక దుకాణం లో నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా విక్రయిస్తున్న పలు రకాల తిను పదార్థాలను ఆయన సీజ్ చేశారు. ఈ సందర్భంగా క్వాలిటీ స్వీట్స్ దుకాణం పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యతా పరమైన ఆహార పదార్థాలను మాత్రమె విక్రయించాలని సూచించారు. ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నిల్వ ఉంచిన తినుబండారాలను విక్రయిస్తే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దళితులకు రక్షణ కల్పించండి

భీమవరం, జూన్ 25 (రాయల్ జర్నలిజం): అర్ధరాత్రి సమయంలో వెంప దళిత పేటలపై కత్తులు, కర్రలతో సామూహిక దాడి చేసి, దళిత యువతిపై సామూహిక అత్యాచార యత్నం చేసిన వారిని తక్షణం అరెస్టు చేసి, దళితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు కోరారు. మంగళవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వెజెండ్ల కి కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాధితులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజ్యంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత దళితులు మాట్లాడుతూ అర్ధరాత్రి సుమారు 70మంది పైనే ఆధిపత్య కులాలు వారు మాపై దాడి చేశారని, మహిళలు అని కూడా చూడకుండా బట్టలు కూడా చింపేసారని వాపోయారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు, జై భీమ్ సైనిక దళ్ అధ్యక్షులు మీసాల జయరాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రూరల్ మండలం వెంప పెద్ద పేటపై ఈ నెల 23వ తేదీన బీసీ కులానికి చెందిన కొంతమంది యువకులు ఉద్దేశ్య పూర్వకంగా దళిత యువకులతో వాగ్వివాదానికి దిగి దాడి చేసారన్నారు. మరలా అదే రోజు సాయంత్రం దళిత యువకుడు సెంటర్లో ఉన్న షాప్ కి వెళ్ళగా అక్కడే కాపుకాసిన బీసీ యువకులు అతనిపై తీవ్రమైన దాడికి దిగడంతో కొద్దిపాటి ప్రతిఘటనతో బయటపడ్డాడని చెప్పారు. అదే రోజు మూడవ సారి అర్ధరాత్రి సుమారు 11 – 12 గం.ల మధ్య బీసీ కులస్తులైన శెట్టిబలిజ, యాదవులు కలిపి సుమారు 70 మంది పైనే దళిత పెద్దపేటకు వచ్చి కర్రలతో, కత్తులతో గేటులను, గోడలను గట్టిగా కొడుతూ, రోడ్డుపై పార్క్ చేసి ఉన్న బైక్ లను ధ్వంసం చేస్తూ మాలనా కొడకల్లారా ఎక్కడ దాక్కున్నార్రా అంటూ పరుష పదజాలంతో కులాన్ని దూషిస్తూ గట్టిగా అరుస్తూ నిద్రిస్తున్న దళిత కుటుంబంపై దాడి చేసి ఇంటి నుంచి బయటకు రాకపోతే మీ ఇల్లు తగలబెట్టేస్తామని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. మహిళ , చిన్న పిల్లాడిని సైతం వదల్లేదని అవేదన వ్యక్తం చేశారు. సామూహికంగాఆ ఇంట్లోనే ఉన్న దళిత మహిళ చెస్ట్ మీద చేతులు వేసి బయటకు లాగి అత్యాచార యత్నం చేశారని తెలిపారు. ఆ సమయంలో పోలీసులు రాకపోయుంటే ఒక్క ఇంటిపైనే కాకుండా నిద్రలో ఉన్న దళితుల అన్ని ఇళ్ళపై కూడా తీవ్రమైన రక్తపాతాన్ని

సృష్టించేవారన్నారు. మరో కారంచేడు, చుండూరు ఘటనల సరసన వెంప ఘటన చేరేదని విచారం వ్యక్తం చేశారు. దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం ఎస్సీ అట్రాసిటీ చట్టం ప్రకారంగా కేసు నమోదు చేసి, వారిని వెంటనే అరెస్టు చేయాలని , అత్యాచార యత్నం చేసిన వారిపై నిర్భయ, దిశ చట్టాల ప్రకారం బాధిత మహిళకు న్యాయం చెయ్యాలని వారు కోరారు. ఇంత పెద్ద ఘటన జరిగితే నరసాపురం డిఎస్పీ ఈ ఘటనపై బాధితులు కలవడానికి వెళ్లినా కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కేసును సాక్ష్యాత్తు ఎస్పీ గారే పర్యవేక్షించాలని కోరారు. వెంప అన్ని దళిత పేటలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఘటనపై కమిటీ వేసి దర్యాప్తు చేసి, బాధితులకు అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ డా. అజిత వేజేండ్ల. అనంతరం జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మాట్లాడుతూ జిల్లా అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నరసాపురం, భీమవరం డిఎస్పీ లతో కలిపి ఒక కమిటీ వేస్తామని , తక్షణం ఘటన దర్యాప్తు చేసి ఎవరైతే దోషులు ఉన్నారో వారందరిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బాధితులకు అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, సీఐటీయూ మండల నాయకులు పెద్దపాటి శ్యామల, ఇంజేటి శ్రీనివాస్, బాధిత గ్రామస్తులు ఇంజేటి శ్రీమూర్తులు, బండి రాజు, ప్రభాకరరావు, చిరంజీవి, జి.అశోక్, పండు, చిలకపాటి ఆదాము, బి.సుబ్బారావు, ఎన్.సత్యానందం, బాబీ, ఎం.మర్తమ్మ, ఐ.మరియమ్మ, సత్యవతి మరియు తదితరులు పాల్గొన్నారు.

గంటా కృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి : తాళ్లపూడి మండల జనసేన అధ్యక్షుడు గంటా శివరామకృష్ణ ఇటీవల అనారోగ్యం పాలయ్యారు. గత మూడు రోజుల క్రిందట స్టంట్ ఆపరేషన్ జరిగినట్లు సమాచారం విషయం తెలుసుకున్న కొవ్వూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గంటా కృష్ణని మంగళవారం పరామర్శించారు. ఆయనతోపాటు నామన పరమేశ్వరరావు, యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, తొండెపు భరత్, పల్లి ప్రకాష్, కందుల నాగు, ఐతం మణికంఠ, చెన్నా సత్యనారా యణ, గోలి కుమార్, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

నర్సాపురం పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్

నరసాపురం ,జూన్ 25 (రాయల్ జర్నలిజం): నేడు స్థానిక 19వ వార్డులోని మున్సిపల్ ముస్లిం ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు కార్పొరేట్ స్థాయికి దీటుగా అన్ని మౌలిక సదుపాయాలు చవిద్యా ప్రమాణాలు కలిగి ఉన్నాయని ప్రతి విద్యార్థి ఉన్నత స్థితిలో రావాలని ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని స్టూడెంట్స్ కిట్స్ తో పాటు పౌష్టికర మైన ఆహారము అందజేస్తున్నారని మరియు మౌలిక సదుపాయాలు కలగజేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఈ యొక్క అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్న స్థితిలోకి వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి రహమతుల్లా విజయ కమిటీ చైర్మన్ అహ్మధున్నిసా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేసి కాంగ్రెస్ కుట్రపూరిత రాజకీయాలు చేసింది

భీమవరం, జూన్ 25 (రాయల్ జర్నలిజం): నాటి ప్రధాని ఇందిరా గాంధీ 1975 సంవత్సరం జూన్25 ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ చేసిన నిరంకుశత్వ పాలన, ప్రజాస్వామ్యాన్ని కూని చేసి నేటి కాంగ్రెసు కుట్రపూరిత రాజకీయాల గూర్చి ముఖ్య వక్తగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనా రాయణ వివరించారు. ఈ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, నార్ని తాతాజీ మరియు ఉద్దరాజు వేణుగోపాల్ రాజు ,మాట్లాడారు ఈ కార్య క్రమంలో పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు ఉన్నముట్ల కబర్థి జిల్లా ప్రధాన కార్యదర్శిలు కోమటి రవికుమార్, అల్లూరి సాయి దుర్గరాజు కొవ్వూరి వెంకట రెడ్డి భీమవరం అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, కోరా రామ్మూర్తి, అరసవల్లి సుబ్రహ్మణ్యం ఆకులు లీలా కృష్ణ, కూరెళ్ల నరసరావు రత్నాల సత్యనారాయణ కోడి నరసింహ అడబాల శివ,పితాని వేంకటేశ్వర రావు, ,మొహిద్దిన్, వేలూరి వెంకట రామయ్య శర్మ,గోవర్ధన్ మరియు జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు , ఐటిఐ కాలేజీ విద్యార్థులు పాల్గున్నారు

మూలస్థానం వీఆర్వో రాజేశ్వరి మృతి

ఆలమూరు కొత్తపేట, జూన్ 25 (రాయల్ జర్నలిజం): అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మూల స్థాన అగ్రహారం వీఆర్వో కప్పల రాజేశ్వరి(48) అనారో గ్యంతో మృతి చెందారు.గత నాలుగు రోజులుగా రాజమ హేంద్రవరం ఓ ప్రవేటు ఆసు పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. బడుగువానిలంక గ్రామానికి చెందిన రాజేశ్వరి అదే గ్రామంలో వీఆర్ఎ గా పనిచేసారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా వీఆర్వో గా పదోన్నతి పొందారు.అప్పటి నుంచి మూలస్థాన అగ్రహారం లోనే పనిచేస్తున్నారు.

అక్టోబర్ 12 న ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జై ఆంధ్ర జై భారత్ 3 వ వార్షికోత్సవం జాతీయ ప్రచార కార్యదర్శి బి నాగసాయి ప్రసాద్

సత్తెనపల్లి ,జూన్ 25 (రాయల్ జర్నలిజం) : జై ఆంధ్ర / జై తెలంగాణ /జై భారత్ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి బి నాగ సాయి ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ 12 న 3 వ వార్షికోత్సవం ఘనంగా జరపడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు . ఇప్పటికీ ఏపీలో 20 జిల్లాల్లో మరియు తెలంగాణ 5 జిల్లాలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్టిఐ 2005 చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూన్నామన్నారు . వ్యవస్థాపక బి హెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ 3 సంవత్సరాలుగా ప్రజా సమస్యల మీద మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు .ఏపీ తెలంగాణలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు . 3 వ సంవత్సరం హ్యాట్రిక్ సాధించనున్నామన్నారు .

డి.యన్.ఆర్‌లో ముగిసిన వాలీ బాల్ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంపు

భీమవరం, జూన్ 25 (రాయల్ జర్నలిజం): స్థానిక డి.యన్.ఆర్ కళాశాలలో ఈ నెల 3 వ తేదీ నుండి25వ తేదీ వరకూవాలీ బాట్ రెసిడెన్సీయల్ కోచింగ్ క్యాంపు నిర్వహించారు. క్యాంపు ముగింపు కార్యక్రమం కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ మాట్లాడుతూ ఈ క్యాంపు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారు ఎన్నే సంవత్సరాల గా మా కళాశాలలో ఈ క్యాంపును నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న కళాశాల కార్యదర్సి మరియు కరస్పాండెంట్ శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పాల్గొనిక్రిడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ మా విద్యాసంస్థలో క్రీడాకారులకు ఫీజు రాయితీ మరియు కొంతమంది దాతల సహాయంతో అత్యాహిక క్రీడాకారుల కు పూర్తి ఫీజు రాయితీలు గత ఎన్నో సంవత్సరాలుగా ఇస్తున్నామని అలాగే మాకళాశాల విద్యార్థులు వివిద క్రీడా పోటీలలో విజయాలు సాదిస్తున్నారాని అలాగే క్రీడా కోటాలో ఉద్యోగాలు కూడా సాదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిదిగా కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాలుగా ఈ వాలీబాల్ క్యాంపును మాకళాశాలలో నిర్వహిస్తున్నందుకు జిల్లా వాలీ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డా.జి.వి.పవన్ కుమార్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ క్యాంపుకు ఆర్ధిక సహయం అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వసుద ఫౌండేషన్ వారు ఎన్నో సంవత్సరాలుగా ఈ క్యాంపు ఆర్ధిక సహయం అందిస్తున్నందుకు

వసుద ఫౌండేషన్ చైర్మన్ శ్రీ యమ్. వెంకట రామరాజ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాకళాశాలలో క్రీడా వసతులు అన్నీ ఉన్నాయని భీమవరం పరిసర ప్రాంత లోని విద్యార్దినీ విద్యార్దులు మాకళాశాలలో జాయిన్ అయ్యి ఈ వసతులను ఉపయోగించు కోవాలని కోరారు. క్యాంపునిర్వహించిన పవన్ కుమార్ రాజు మాట్లాడుతూ జిల్లా వాలీబాల్ అసోసేషన్ కు డి.యన్.ఆర్ కళాశాల యాజమాన్యం అందిస్తున్న సహకారం మరువలేనిదని భవిష్యత్తులో కూడా ఈదేసంహాయం అందించాలని కోరారు. అలాగే ఈ క్యాంపు నిర్వహించడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వసుద ఫౌండేషన్ తరుపున పాల్గొన్న శ్రీ మంతెన కృష్ణంరాజు గారు మాట్లాడుతూ మా ఫౌండేషన్ తరుపున ప్రతిభ కల్గిన క్రీడాకారులకు విద్యార్దులకు ఆర్ధికంగా వెనుకబడిన విద్యార్దినీ విద్యార్దులకు మాసంస్థ తరుపున సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.బి.వి.నరసింహరాజు మాట్లాడుతూ సుమారు 50 మంది క్రీడాకారులకు ఈ క్యాంపులో కోచింగ్ ఇవ్వడం జరిగిందని ఉబయ గోదావరి జిల్లాలనుండి వాలీ బాల్ క్రీడాకారులు కోచింగ్ పొందారని వారు భవిష్యత్తులో జిల్లాకు మరియు మన రాష్ట్రానికి ప్రాతినిద్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వసుద ఫౌండేషన్ తరుపున శ్రీ ఇందుకూరి ప్రసాదరాజు, సుబ్బరాజు భవనం కార్యదర్సి శ్రీ మంతెన రామచంద్రరాజు డి.యన్.ఆర్ విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ శ్రీ సుజ్ఞాన రాజు, కళాశాల అసోసియేషన్ లోని ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి ఆధునీకరణకు నిపుణులతో అధ్యయన కమిటీ వేయాలి

భీమవరం, జూన్ 25 (రాయల్ జర్నలిజం): పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కల్లు గీత వృత్తిని ఆధునికరించి, అభివృద్ధి చేసి, లక్షలాది కళ్ళు గీద కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం భీమవరం డివిజన్ ఆరు మండలాల గీత కార్మికుల విస్తృత సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కడలి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగా నరసింహామూర్తి మాట్లాడుతూ కల్లుగీత వృత్తి పట్ల అవగాహన లేని గత వైసిపి ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ గీత వృత్తిని భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు. కష్టపడే వృత్తి చేసుకొని బ్రతికే వారిపై అక్రమ కేసులు పెట్టారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతుంటే పాలకుల రాతలు మారుతున్నాయి కానీ గీత కార్మికుల తలరాతలు మారడం లేదని విచారం వ్యక్తం చేశారు. గీత అన్నలను రోడ్డున పడేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి చెందుంతుందన్నారు అన్నారు. గీత వృత్తి రక్షణ, వృత్తి ఆధునీకరణ, వృత్తి సంక్షేమం, ఉపాధి, సామాజిక భద్రత కోసం గత 30 సంవత్సరాలుగా లక్షలాది గీత కార్మికుల పక్షాన ఆంధ్రప్రదేశ్ కళ్ళుగీత కార్మిక సంఘం అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. అనేక హక్కులు సాధించిన ఘనత సంఘానికి ఉందని కొనియాడారు. కానీ వాటిని అమలు చేయించుకోవడానికి కూడా ఎన్నో పోరాటాలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంపై గీత కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. తాటి చెట్టుకు పది రూపాయలు చొప్పున పన్ను కట్టించుకుని చెట్టుపై హక్కు కల్పించాలని కోరారు. కల్లును సీతల పానీయంగా అభివృద్ధి చేయాలని, నిడదవోలు లో ఉన్న తాటి బెల్లం ఫెడరేషన్ కు నిధులు కేటాయించి తాటి బెల్లానికి మార్కెట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆదరణ పథకం ప్రవేశపెట్టి వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఉచితంగా ద్విచక్ర మోటార్ సైకిల్ ఇవ్వాలని, పేద గీత కార్మికులకు ఉచితంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల బిడ్డలకు పెళ్ళి కానుక లక్ష రూపాయలకు పెంచి పెళ్లి అయిన నెల రోజులలో ఇవ్వాలని కోరారు.హాఈ సమావేశంలో కొండవీటి శ్రీనివాసరావు , కాగిత రాధాకృష్ణ ,తుంగ సాయిబాబు, చింతపల్లి చినవీరస్వామి, కోమటి సత్యనారాయణ, వంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

బొమ్మిడి నారాయణ నాయకర్‌కు సత్కారం

నరసాపురం ,జూన్ 25 (రాయల్ జర్నలిజం):కూటమి అభ్యర్థి గా భారీ మెజారిటీతో గెలుపొంది నరసాపురం శాసనసభ్యులు గా ప్రమాణస్వీకారం చేసి వచ్చిన బొమ్మిడి నారాయణ నాయ కర్‌ని నివాసంలో రాష్ట్ర అగ్ని వన్నీ కులక్షత్రియ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ప్రముఖ సీనియర్ న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు వనమాల శ్రీనివాస్ కలసి అభినందనలు తెలియజేసి చిరుసత్కా రం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ నియోజకవర్గంలో అపరిస్కృతముగా ఉన్న అన్ని సమస్యలు వశిష్ఠ వారధి, ఫిషింగ్ హార్బార్, నల్లిక్రిక్ తదితర సమస్యలు అన్ని నాయకర్ పూర్తి చేస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తిరుమని వెంకటరాజు, అద్దంకి వెంకట భాస్కర్, మోకా శంకర్, కొల్లాటి సాంబమూర్తిరాజు, కోలా కనకరాజు, తిరుమని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జై ఆంధ్ర నూతన కమిటీ సభ్యులగా షేక్ మన్సూర్ నియామకం

వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్

అనంతపురం ,జూన్ 25 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర (జై భారత్) సమాచార హక్కు సంఘం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి హెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ విజయవాడ ఎస్ ఎన్ ఆర్ హోటల్లో కమిటీ సభ్యులు సమావేశం జరిగిందని ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యులు జాయిన్ అయ్యారని తెలిపారు . . కమిటీలో షేక్ మన్సూర్ ను నియమించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు చేతుల మీద నియామక పత్రాలు అందుకున్నారు .వచ్చే అక్టోబర్ 12 న ఆర్.టి.ఐ 2005 చట్టంపై జాతీయస్థాయిలో జై ఆంధ్ర(జై భారత్) ఆధ్వర్యంలో సమావేశం కలదు అని వ్యవస్థాపక అధ్యక్షులు బిహెచ్ సుమిత్రానందన్ తెలిపారు .

తిరుమలలో పాతపద్ధతులన్నీ పునరుద్ధరణ

అమరావతి : తిరుమలకు వచ్చే భక్తులు సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకుని భక్తి భావంతో తిరుగు ప్రయాణం కావాలన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా టీటీడీ చర్యలకు ఉపక్రమించింది. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు గత ఐదేళ్లలో దూరమైన సౌకర్యాలను కొత్త ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించింది. దివ్యదర్శనం టోకెన్లు, క్యూలైన్లు నియంత్రణ, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ పునఃప్రారంభమయ్యాయి. ఐదేళ్లుగా మూసివేసిన నారాయణగిరి ఉద్యానవనాల షెడ్లు, వైకుంఠం క్యూ కాంపెక్స్1లో కంపార్ట్మెంట్లను భక్తులకు అందుబాటులోకి తీసుకురావడంతో భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిల్చోవాల్సిన పరిస్థితి తప్పింది. నారాయణగిరి ఉద్యానవనాల షెడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో కంపార్ట్‌మెంట్లు నిండిన తర్వాతే క్యూలైన్లలో బయట భక్తులు వేచి ఉంటున్నారు. వారాంతరాలు మినహా ఇప్పుడు భక్తులెవ్వరూ క్యూలైన్లు బయట కనిపించడం లేదు. మరోవైపు దివ్యదర్శనం టోకెన్లు పాక్షికంగా పునరుద్ధరించడంతోపాటు అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది చంద్రబాబు సర్కార్. పాత పద్ధతులన్నీ పునరుద్ధరించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'రైతుభరోసా'పై అభిప్రాయ సేకరణ: మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్: తెలంగాణలో ఈ వానాకాలం సీజన్ నుంచి ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రంలో 110 నియోజకవర్గాల్లోని రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు జరగనున్నాయి. ఆ నియోజకవర్గాల్లోని క్లస్టర్ల నుంచి రైతులను రైతువేదికలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు తెలియజేసేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం వాటిని నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు పథకం స్థానంలో 'రైతుభరోసా'ను అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'రైతుబంధు' నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో 'భరోసా'ను అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. రైతులు, వివిధ వర్గాలవారి అభిప్రాయాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా రైతుభరోసాపై నిర్ణయం తీసుకోవాలని ఇటీవలి మంత్రిమండలి సమావేశం తీర్మానించింది. అర్హులకు మాత్రమే ప్రజాధనం అందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతుభరోసా విధివిధానాలను ఖరారు చేయనుందని మంత్రి తుమ్మల సోమవారం తెలిపారు. రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సూచనలను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేస్తామని వివరించారు.

కటింగ్ మాస్టర్ కాదు.. కరెక్టింగ్ మాస్టర్

సీఎం అంటే కటింగ్ మాస్టర్ కాదని.. కరెక్టింగ్ మాస్టర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన పేదలకే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలుపై భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, వీటిని పారదర్శకంగా, ఆదర్శంగా అమలుచేయాలన్న ఉద్దేశంతోనే ఆలస్యమవు తుందన్న విషయాన్ని గుర్తించాలని భారాస శ్రేణులకు హితవు పలికారు.

హమాస్‌ను ఓడించలేం !

జెరూసలెం : హమాస్‌ను మొత్తంగా తుడిచిపెట్టేస్తామంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చేసిన ప్రకటనను ఆ దేశ సైన్యం బహిరంగంగానే సవాల్ చేసింది. హమాస్‌ను సంపూర్ణంగా ఓడించడం సాధ్యం కాదని ఇజ్రాయిల్ సైన్యం ప్రతినిది రియర్, అడ్మిరల్ దేనియల్ హగారి కుండబద్దలుకొట్టినట్టు చెప్పారు. హమాస్‌ను నామరూపాల్లేకుండా తుదిచిపెట్టేస్తామని చెప్పడమంటే ప్రజల కళ్ళల్లో దుమ్ము కొట్టడమేనని సైనికాధికారి వ్యాఖ్యానించారు. గాజా ప్రజల హృదయాల్లో లోతుగా పాతుకుపోయిన ఒక సైద్ధాంతిక భావజాలమే హమాస్ అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ చానెల్ 13కి బుధవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీంతో నెతన్యాహు ప్రభుత్వం తీవ్ర ఇరకాటంలో పడింది. ఇంతకాలం తాను చేస్తున్న హూంకరింపులన్నీ బోగస్ అని తేలిపోయింది. హమాస్ పాలనా సామర్థ్యాలను నిర్వీర్యం చేయడం తన యుద్ధ లక్ష్యాల్లో ఒకటని ప్రభుత్వం వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) ప్రభుత్వ యుద్ధ లక్ష్యాలను నెరవేర్చడానికి అంకిత భావంతో పనిచేస్తుందని, హమాస్‌ను ఒక సైద్ధాంతిక భావజాలంగా, ఒక ఆలోచనగా మాత్రమే హగారీ ప్రస్తావించారని సైన్యం తన స్వరాన్ని సవరించింది. హగారీ వ్యాఖ్యల ప్రభావాన్ని తగ్గించడానికి సైన్యం ప్రయత్నించినప్పటికీ ఇజ్రాయిల్ ప్రభుత్వానికి, సైన్యానికి మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రతరమయ్యాయని దీనిని ట స్పష్టమవుతోంది. పెద్ద ఎత్తున బాంబు దాడులతో గాజాను నాశనం చేస్తున్న ఇజ్రాయిల్ దాష్టీకాలపై అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గత 8మాసాలుగా దాడులు సాగిస్తున్నా, హమాస్‌ను కొంచెం కూడా బలహీనపరచలేకపోయిందని సైన్యమే అంగీకరించింది. ప్రభుత్వ ప్రతినిధి డేవిడ్ మెన్సర్ మాట్లాడుతూ హమాస్‌ను సైనికంగా నిర్వీర్యం చేసి పాలనా సామర్థ్యాలను నిర్మూలించడమంటే ప్రతి ఒక్క సభ్యుడిని చంపుకుంటూ వెళతామని అపార్థం చేసుకోరాదని వ్యాఖ్యానించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఎన్నికైన ప్రభుత్వ ఆలోచనలను, నిర్ణయాలను అమలు చేయడం సైన్యం బాధ్యత అన్నారు. . యుద్ధ కార్యకలాపాలకు హగారీ వ్యాఖ్యలు ఎలాంటి హాని చేయబోవని చెప్పారు.

ఇకపై వారికీ ప్రసూతి సెలవు

దిల్లీ: సరోగసీ ద్వారా సంతానం పొందే కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు ప్రసూతి సెలవులు పొందవచ్చు. ఈ మేరకు కేంద్రం 50 ఏళ్ల నాటి నిబంధనకు సవరణలు ప్రకటించింది. చైల్డ్ కేర్ లీవ్‌తో అద్దె గర్భం ద్వారా బిడ్డలను పొందే తల్లిదండ్రులకు హక్కు కల్పిస్తూ కేంద్రం సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (లీవ్) రూల్స్, 1972ని సవరించింది. అద్దెగర్భం (సరోగసీ) ద్వారా పిల్లలు పుడితే మహిళా ప్రభుత్వ ఉద్యోగులు 180 రోజుల ప్రసూతి సెలవులు తీసుకోవచ్చు. అలాగే సరోగసీ ద్వారా జన్మించిన పిల్లల విషయంలో,ఇద్దరు కంటే తక్కువ జీవించి ఉన్న పిల్లలను కలిగి ఉన్నపురుష ప్రభుత్వ ఉద్యోగి కూడా బిడ్డ ప్రసవించిన తేదీ నుండి 6 నెలల వ్యవధిలో 15 రోజుల పితృత్వ సెలవు తీసుకోవచ్చు. కాగా సరోగసీ ద్వారా బిడ్డ పుడితే మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలనే నిబంధనలు ఇప్పటి వరకు లేవు.

ఆత్మహత్య చేసుకున్న జగదీష్ ఖాతా నుంచి పవిత్ర గౌడకు పెద్దమొత్తంలో డబ్బు ట్రాన్స్ఫర్

దిల్లీ: రేణుకాస్వామి హత్య కేసు రోజుకొక మలుపు తిరుగుతుంది. ఈ కేసులో ఇప్పటికే నటి పవిత్ర గౌడను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కేసు ఇంకా విచారణలో ఉంది. విచారణ సాగుతుండగా పలు దిగ్భ్రాంతికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి. ఈ సంవత్సరం, నిర్మాత సౌందర్య జగదీష్ ఆత్మహత్య చేసుకున్నారు. అతని ఆత్మహత్య కన్నడ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఆ సమయంలో ఆయన వెంట దర్శన్, పవిత్రగౌడ్ ఉన్నారు . ఆశ్చర్యం ఏంటంటే.. సౌందర్య జగదీష్ బ్యాంకు ఖాతా నుంచి పవిత్ర గౌడ ఖాతాలోకి పెద్దమొత్తంలో డబ్బులు అయినట్లు ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందులతో సౌందర్య జగదీష్ ఆత్మహత్య చేసుకుంది. ఇంతకీ పవిత్ర గౌడకు 2 కోట్ల రూపాయలు ఎందుకు ఇచ్చాడు అనేది మిస్టరీగా మిగిలిపోయింది. మరో షాకింగ్ ఇష్యూ ఉంది. సౌందర్య జగదీష్ పవిత్ర గౌడకు ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చినట్లు జగదీష్ కుటుంబానికి సమాచారం లేదు! నవంబర్ 2017లో సౌందర్య జగదీష్ ఖాతా నుంచి కోటి రూపాయలు దర్శన్ స్నేహితురాలు పవిత్ర గౌడకు బదిలీ అయ్యాయి. ఆ తర్వాత 2018 జనవరిలో పవిత్ర గౌడ ఖాతాలోకి మరో కోటి రూపాయలు చేరాయి. ఈ డబ్బుతో పవిత్ర గౌడ ఇల్లు కొనుగోలు చేసిందని తెలుస్తోంది. సౌందర్య జగదీష్ ఈ డబ్బు ఎందుకు ఇచ్చాడు.? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై సౌందర్య జగదీష్ భార్య రేఖ స్పందించారు. 'టీవీ చూసిన తర్వాతే ఈ విషయం మాకు తెలిసింది. మేము ఇప్పటికే బాధలో ఉన్నాము. తర్వాత వివరాలు తెలుసుకున్నాను అని. జగదీష్ భాగస్వామి సురేష్, హెంబన్న డెత్ నోట్‌పై విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు బ్యాంక్ స్టేట్‌మెంట్ తీసుకుంటోంది. పవిత్రకు డబ్బులు ఇచ్చినందుకే జగదీష్ ఆత్మహత్య చేసుకున్నాడన్నది అబద్ధం. భాగస్వామ్య కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు రేఖా జగదీష్ తెలిపారు.

ఘోర అగ్ని ప్రమాదం..ఇన్వర్టర్ లో మంటలు రేగి..నలుగురు ఊపిరాడక..!

న్యూఢిల్లీ : ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. పొగలో ఊపిరాడక భర్త, భార్య, ఇద్దరు కుమారులు తమ ప్రాణాలు విడిచారు. ఇన్వర్టర్ లో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ దుర్ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ప్రేమ్ నగర్ లోని ఓ ఇంట్లో తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. మొదటి అంతస్తులో ఉంచిన ఇన్వర్టర్ లో ముందు మంటలు చెలరేగగా మంటలు సోఫాలోకి చేరాయి. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో పై అంతస్తులో పొగలు కమ్ముకున్నాయి. ఈ ప్రమాదంలో పై అంతస్తులో నిద్రిస్తున్న కుటుంబం మొత్తం మృతి చెందింది. అగ్ని ప్రమాదంలో చనిపోయిన వారిని హీరా సింగ్ (48), ఆయన భార్య నీతూ సింగ్, కుమారులు రాబిన్ సింగ్ (22), లక్షయ్ (21) గా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలానికి రెండు అగ్ని మాపక వాహనాలను పంపించారు. మంటల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకుని వచ్చి ఆస్పత్రికి తరలించగా..అప్పటికే నలుగురు చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు

ఏపీలో తగ్గనున్న మద్యం ధరలు, కొత్త పాలసీపై సర్కారు కసరత్తు, పాత బ్రాండ్లు అందుబాటులోకి..!

అమరావతి :ఏపీలో ఐదేళ్లుగా నాసిరకం మద్యంతో జనాల్ని నిలువు దోపిడీ చేసిన మద్యం పాలసీకి త్వరలో ఫుల్‌స్టాప్ పడనుంది. ఊరు పేరు లేని బ్రాండ్లతో జనం ఇల్లు,ఒళ్లు గుల్ల చేసిన జే బ్రాండ్ మద్యానికి అడ్డు కట్ట పడనుంది. మద్యం బ్రాండ్లు, నాణ్యతతో సంబంధం లేకుండా కేవలం జేబులో డబ్బులు బట్టి మద్యాన్ని కొనుక్కోవాల్సిన దుస్థితి కల్పించారు. వైసీపీ ఘోర పరాజయానికి కారణమైన అంశాల్లో మద్యం ధరలు కీలకంగా పనిచేశాయి. 2019 ఎన్నికల్లో సంపూర్ణ మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మద్యం షాపుల నియంత్రణ, కట్టడి పేరుతో తొలి ఏడాది హంగామా చేశారు. మద్యం కొనాలంటేనే షాక్ కొట్టే పరిస్థితులు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. మద్యం విక్రయాల్ని నియంత్రించి చివరి ఏడాది నాటికి పూర్తి స్థాయిలో నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. కొత్త పాలసీ ప్రకటించక ముందే మద్యం ధరల్ని రెండు రెట్లు పెంచేశారు. జనం గగ్గోలు పెట్టినా ఖాతరు చేయలేదు. కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, యానం, తెలంగాణ రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నఏపీలో ఇతర రాష్ట్రాల మద్యం రానివ్వకుండా అడ్డుకోడానికి సెబ్ అనే కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. తలతోక లేని తలతిక్క నిర్ణయాలతో తొలి ఏడాదే జనం నుంచి తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నారు. ఏపీలో తయారవుతున్న నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు కొనలేక పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగిన వారిపై కూడా కేసులు బనాయించారు. ఇలా వేలాది మందిపై సెబ్ అక్రమ కేసులు నమోదు చేసింది. ఒకటి రెండు బాటిళ్లు తెచ్చుకునే కూలీలు కూడా అక్రమ కేసులతో జైళ్లకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్రంలో పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్న ప్రతి జిల్లాలో ఇలాంటి వేలాది ఘటనలు చోటు చేసుకున్నాయి. మద్యం కొన్నందుకు జైలుకెళ్లాల్సిన పరిస్థితిపై జనం రగిలిపోయారు.

ప్రభుత్వ దుకాణాల్లో యథేచ్ఛగా దోపిడీ : ఎవరి డబ్బులతో వారు మద్యం కొనుగోలు చేసినా ప్రభుత్వ మద్యం దుకాణాల ముందు బిచ్చగాళ్లను చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కింది. ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయం మరొకటి లేదు. మద్యం ధరల్ని రెండు రెట్లు పెంచేసి ఆ తర్వాత జనం నాటుసారా, ప్రత్యామ్నయ మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని గ్రహించి ధరల్ని కొద్దిగా తగ్గించింది. 2019 నాటి ధరలతో పోలీస్తే దాదాపు రెట్టింపు ధరలకు స్థిరీకరించారు. ప్రభుత్వ ఆదాయం మద్యం విక్రయాల ద్వారా 2019లో 16వేల కోట్లు ఉంటే ప్రస్తుతం రూ.30వేల కోట్లకు చేరువలో ఉంది. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంతోనే అమ్మఒడి వంటి పథకాలను అమలు చేయాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. 2019 ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు టీడీపీ ప్రభుత్వం క్వార్టర్ బాటిల్‌కు రూ.10-20 ధరలను సవరించింది. దానిపైనే వైసీపీ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. ఇక వైసీపీ ప్రభుత్వంలో మద్యం షాపుల్లో మరో రకం దందా నడిచేది. పాపులర్ బ్రాండ్లు, ప్రజల్లో ఆదరణ ఉన్న బ్రాండ్లను గుట్టు చప్పుడు కాకుండా పక్కదారి పట్టించేవారు. నాసిరకం మద్యం, జనం మునుపెన్నడు చూడని స్పిరిట్ బ్రాండ్లను అమ్మకాలకు ఉంచేవారు. మద్యం దుకాణాలు మొదలుకుని లిక్కర్ మార్ట్‌ల వరకు అన్ని చోట్ల ఇదే రకమైన పరిస్థితి ఏర్పడింది. మద్యం కొనడానికి వచ్చే వారిని సిబ్బంది పురుగుల్లా చూసేవారు. ప్రభుత్వ మద్యం దుకాణాలంటేనే ప్రజల్లో ఏహ్యభావం కలిగిది. రోజుకూలీలు, అసంఘటిత రంగ కార్మికుల్లో జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడటానికి ప్రభుత్వ మద్యం దుకాణాలు కీలక పాత్ర పోషించాయి.

గంజాయి విక్రయాలకు అదే కారణం: ఏపీలో ప్రస్తుతం విస్తరించిన గంజాయి వినియోగానికి కూడా మద్యం ధరలతో పరోక్ష సంబంధం ఉంది. మద్యం ధరలు అందుబాటులో లేకపోవడంతో నాటుసారా, మత్తు పదార్థాలకు బానిసలైన వారి సంఖ్య భారీగా పెరిగింది. దీనికి తోడు గతంలో గుట్కా పాన్ మసాలాల విక్రయాలపై ఉన్న నిషేధాన్ని తొలగించడంతో ఖైనీల రూపంలో గంజాయిని నేరుగా విక్రయించడం, ప్రముఖ బ్రాండ్ల పేరుతో గంజాయినే నేరుగా పొట్లాలుగా విక్రయించే దందాలు మొదలయ్యాయి.

మద్యం ధరలు తగ్గే అవకాశం: ఏపీలో మద్యం విక్రయాలు కురిపిస్తున్న లాభాలను చూసి పొరుగు రాష్ట్రాలకు కూడా కన్ను కుట్టింది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా మద్యం ధరలను ఏపీతో పాటు పెంచేశారు. అయితే ఏపీ మద్యానికి ఇతర రాష్ట్రాల మద్యానికి నాణ్యతలో స్పష్టమైన తేడా ఉంది. బ్రాండ్లు ఒకటే అయినా ఆంధ్రా మద్యం అంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. త్వరలో రానున్న కొత్త మద్యం పాలసీతో కొంత మేర ధరలు తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మద్యం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్నా అది ప్రజల నుంచి తీసుకుని ప్రజలకే ఇస్తున్నదనే విషయాన్ని చంద్రబాబు గుర్తించారు. సంక్షేమ పథకాలను అందుకునే వర్గాల ప్రజలే మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా చెల్లిస్తున్నారని గ్రహించారు. ప్రజలపై ఆ భారం కొంత మేరకైనా తగ్గించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ధరల విషయంలో మధ్యే మార్గంలో వాటిని స్థిరీకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీంతో పాటు మద్యం బ్రాండ్లు, నాణ్యత విషయంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని నష్టపోకుండా కొత్త విధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

గల్లా జయదేవ్ ని వెంటాడిన జగన్ సర్కార్.. నిష్క్రమణ వెనుక కారణం అదా?

అమరావతి : ఈ ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్. ఆయన స్థానంలో పోటీ చేసిన మరో పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ అయ్యారు. కేంద్ర సహాయ మంత్రిగా కూడా ఎంపికయ్యారు. ఒకవేళ గల్లా జయదేవ్ మూడోసారి పోటీ చేసి గెలిచి ఉంటే.. ఆయనే కేంద్ర క్యాబినెట్లో మంత్రి అయ్యేవారు. కానీ గత ఐదేళ్లుగా జరిగిన రాజకీయాలను తలచుకొని ఆయన నిష్క్రమించారు. ముఖ్యంగా వైసీపీ సర్కార్ గల్లా జయదేవ్ ని వెంటాడింది. ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా పెట్టింది. తాజాగా గల్లా జయదేవ్ కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిత్రహింసలకు గురైనట్లు ఆ వీడియోలో ఉంది. ఉమ్మడి ఏపీలో గల్లా కుటుంబానికి సుదీర్ఘ నేపథ్యం. అమెరికాలో పెద్ద పారిశ్రామికవేత్తగా ఉన్న గల్లా రామచంద్రరావు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. చిత్తూరు జిల్లాలో అమర్ రాజా బ్యాటరీస్ పేరిట భారీ పరిశ్రమలను ఏర్పాటు చేశారు. స్థానికంగా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ కుటుంబానికి గౌరవం ఇస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో 2003లో పాదయాత్ర చేసిన రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు గల్లా అరుణ కుమారి. చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా కూడా వ్యవహరించారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అటు రాజకీయాలు చేస్తూనే తమ పరిశ్రమలను తెలుగు రాష్ట్రాల్లో విస్తరించాలని భావించారు. 2014లో గుంటూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన గల్లా జయదేవ్ ఎంపీగా ఎన్నికయ్యారు. స్వతహాగా పారిశ్రామికవేత్త కావడం, విద్యాధికుడు కావడంతో పార్లమెంట్లో గట్టిగానే మాట్లాడేవారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన సమస్యలతో పాటు ప్రత్యేక హోదా గురించి గళమెత్తేవారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన తరుణంలో.. ఆ పార్టీ ఎంపీగా ఉన్న గల్లా జయదేవ్ కేంద్ర ప్రభుత్వానికి టార్గెట్ అయ్యారు. శత్రువు శత్రువు మిత్రుడు అన్న కోణంలో జగన్ బిజెపి పెద్దలకు దగ్గర అయ్యారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గల్లా జయదేవ్ ని టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఒకానొక దశలో గల్లా జయదేవ్ వైసీపీలో చేరతారని.. ఆ మేరకు ఆయన పై ఒత్తిడి పెరిగిందని కూడా టాక్ నడిచింది. కానీ జయదేవ్ ఎక్కడ వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు జిల్లాలో ఉన్న అమర్ రాజా బ్యాటరీస్ పరిశ్రమపై వైసీపీ సర్కార్ దాడులు చేయించింది. పర్యావరణ అనుమతులకు మించి ఉత్పత్తులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ.. లేనిపోని తనిఖీల పేరుతో హడావిడి చేసింది. దీంతో అమర్ రాజా యాజమాన్యం తమ పరిశ్రమ విస్తరణను ఏపీలో నిలిపివేసి.. తెలంగాణ వైపు అడుగులు వేసింది. అయితే ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గల్లా జయదేవ్. కొద్దిరోజుల పాటు రాజకీయాలకు దూరమవుతానని చెప్పి మరి బయటకు వెళ్లిపోయారు గల్లా జయదేవ్. ఈ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యపరిచినా.. తెర వెనుక గల్లా కుటుంబాన్ని జగన్ సర్కార్ వెంటాడినట్లు తాజాగా ప్రచారం సాగుతోంది. ఇప్పుడు బయటపడిన వీడియోలో గల్లా జయదేవ్ ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని.. స్టేషన్లో చొక్కా విప్పి మరి హింసించారని ఆ వీడియోలో కనిపిస్తోంది. అయితే ఇది ఎప్పుడు? ఎక్కడ? అన్నది మాత్రం తెలియడం లేదు. వీడియో పై ఏబీఎన్ లోగో ఉంది. కేవలం చిత్రహింసలకు గురి చేసే గల్లా జయదేవ్ టిడిపి నుంచి బయటకు వెళ్ళిపోయేలా చేశారని మాత్రం ప్రచారం జరుగుతోంది. దీనిపై జయదేవ్ నోరు తెరిస్తే గాని బయటకు తెలిసే పరిస్థితి లేదు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

టీపీసీసీ చీఫ్‌గా సీతక్క!

హైదరాబాద్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సీతక్క పేరు ఖరారైందా?,సీఎం రేవంత్ రెడ్డి పార్టీపై తన పట్టు నిలుపుకున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.కొత్త పీసీసీ చీఫ్ ఎంపికతో పాటు మంత్రివర్గ విస్తరణ,నామినేటెడ్ పోస్టుల భర్తీపై అధిష్టానంతో చర్చించనున్నారు.టీపీసీసీ చీఫ్‌గా ఎస్టీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీతక్కకు ఢిల్లీ నుండి పిలుపురావడంతో ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఖరారైనట్లేనని సమాచారం. ఒకవేళ బీసీ వర్గానికి ఇవ్వాలని భావిస్తే ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పేరు ప్రచారంలో ఉంది. మహేష్ కుమార్ గౌడ్ సైతం ఢిల్లీలో ఉండటంతో వీరిద్దరిలో ఒకరికి పీసీసీ చీఫ్ పదవి దక్కడం ఖాయంగా కనిపిస్తోందని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు.ఇక జూలై 2న మ ంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం సాగుతోంది. మంత్రి పదవి కోసం చాలా మంది ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

రూటు మార్చిన నవీన్ పట్నాయక్.. రాజ్యసభలో రివర్స్ గేర్

భువనేశ్వర్: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బిజు జనతాదళ్ అధినేత అధినేత నవీన్ పట్నాయక్ రూటు మార్చారు. సార్వత్రిక ఎన్నికల మునుపు రాజ్యసభలో కీలక బిల్లుల ఆమోదానికి ఎన్డీయేకు సంఖ్యా బలం అవసరమైనప్పుడు ఆ కూటమిలో భాగస్వాములు కాకపోయినప్పటికీ బీజేడీ ఎంపీలు మద్దతిచ్చేవారు.తాజాగా ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న తన నిర్ణయాన్ని మార్చుకుంది. రాజ్యసభలో ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించిందిార్టీకి చెందిన 9 మంది రాజ్యసభ ఎంపీలతో భువనేశ్వర్‌లో ఆదివారం నవీన్‌పట్నాయక్ సమావేశమయ్యారు. బలమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలని దిశా నిర్దేశం చేశారు. ఒడిశా ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై సభా వేదికగా గొంతు వినిపించాలని, న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. 4.5 కోట్ల మంది ఒడిశా ప్రజల తరఫున బలమైన వాణి వినిపిస్తామని సమావేశం అనంతరం ఎంపీలు మీడియాకు తెలిపారు.సార్వత్రిక ఎన్నికల ముందు వరకు రెండు పార్టీలు మిత్రపక్షాలుగానే వ్యవహరించాయి. అయితే మార్చిలో ఇరు పార్టీల మధ్య పొత్తు విఫలమవ్వడంతో ప్రత్యర్థి పార్టీలుగా మారాయి. సరిగ్గా ఎన్నికలకు ముంగిట రాజ్యసభలో దిల్లీ సర్వీసుల బిల్లు గట్టెక్కేందుకు, మోదీకి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ఓడించేందుకు బిజు జనతాదళ్.. అధికార భాజపాకు మద్దతుగా నిలిచింది. కానీ, ఇకపై ఒడిశాకు ప్రత్యేక హోదా, పేదలు విద్య, వైద్యం, ఇళ్ల నిర్మాణం తదితర సమస్యలపై పోరాడాలని నవీన్ యోచిస్తున్నారు.

వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్న పవన్‌కల్యాణ్

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బుధవారం నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజుల పాటు నిర్వహించే ఈ దీక్షలో భాగంగా పండ్లు, ద్రవాహారం మాత్రమే తీసుకుంటారు.గత ఏడాది జూన్‌లో పవన్ వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

పవన్‌కు శుభాకాంక్షలు తెలిపిన విజయవాడ సీపీ

ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు విజయవాడ పోలీసు కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కమిషనర్‌తో పాటు డీసీపీ ఆదిరాజ్ రాణా పవన్‌ను కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం వివిధ వర్గాల ప్రజల నుంచి పవన్‌కల్యాణ్ వినతులు స్వీకరించారు.

ఆ క్షిపణి చైనాను కూడుతుందా? అయితే ఒకే.. ఆ దీవిని ఇస్తాను..

న్యూఢిల్లీ : "సార్.. మన దేశం స్వావలంబనతో క్షిపణులను తయారుచేస్తోంది. ప్రయోగాలకు సరైన దీవి మీ రాష్ట్రంలోనే ఉంది. మాకు కేటాయించండి" – క్షిపణి కేంద్ర డైరెక్టర్ అబ్దుల్ కలాం అభ్యర్థన."మీ క్షిపణి చైనాలోని లక్ష్యాలను ఛేదించగలదా? అలా అయితేనే వీలర్ దీవిని కేటాయిస్తాను"– అప్పటి ఒడిశా సీఎం బిజూపట్నాయక్ సమాధానం."కచ్చితంగా సార్. అంతకంటే ఎక్కువ దూర లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను కూడా తయారుచేస్తాం"– అబ్దుల్ కలాం.ఆ వెంటనే ఒడిశా తీరంలోని వీలర్ దీవిని 'డీఆర్‌డీవో'కు కేటాయించారు బిజు బాబు.కాలగమనంలో భారత క్షిపణి పితామహుడిగా ఖ్యాతికెక్కిన కలాం దేశ రాష్ట్రపతిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఆ దీవిని కేటాయించిన బిజు బాబుకు దేశభక్తి ఎక్కువ. రక్షణ రంగంలో భారత్ అసమానమైన ప్రతిభ చూపించాలన్నదే ఆయన అభిమతం.

క్షిపణి ప్రయోగ కేంద్రంగా..: అంతకు ముందు చిన్న క్షిపణులను చాందీపుర్ నుంచి ప్రయోగించేవారు. అయితే భారీ క్షిపణుల ప్రయోగానికి ప్రజానివాసాలకు దూరంగా ఉండేందుకు దీవి ఉంటే బాగుంటుందని శాస్త్రవేత్తలు యోచించారు. చాందీపుర్ సముద్ర తీరానికి సమీపంలోని వీలర్ దీవిని గుర్తించారు. దీన్ని పరిశీలించేందుకు ఇద్దరు శాస్త్రవేత్తలు ఒక నాటుపడవలో వెళ్లారు. ఒక రోజు రాత్రి అక్కడే విశ్రమించి పూర్తిగా అధ్యయనం చేసి అన్నివిధాలుగా క్షిపణి ప్రయోగాలకు సరిపోతుందని భావించారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ కలాంకు తెలపడంతో ఆయన పట్నాయక్ దగ్గరకు వెళ్లడం, ఆయన అంగీకరించడం వెంటనే జరిగిపోయాయి.

ఇంతింతై..: అబ్దుల్ కలాం చొరవతో ప్రారంభమైన క్షిపణి కేంద్రం ఖండాంతర క్షిపణులను కూడా ప్రయోగించే స్థాయికి చేరుకుంది. రక్షణ రంగానికి చెందిన ఎలాంటి ఆయుధాలకయినా పరీక్షలు ముఖ్యం. పరీక్షలతోనే వాటి లోటుపాట్లు తెలుస్తాయి. ఇలా పలు ప్రయోగాల అనంతరం భారత అమ్ములపొదిలో చేరుతున్నాయి. వీలర్ దీవికి 'అబ్దుల్ కలాం దీవి'గా పేరుపెట్టారు.అన్నట్టు బిజు బాబుకు హామీ ఇచ్చినట్టుగానే మన దేశ క్షిపణులు చైనాలోని ఏ లక్ష్యాన్నయినా ఛేదించగలవు. కొన్నాళ్ల క్రితం వరకు ఆసియాలో క్షిపణుల రంగంలో తిరుగులేదని భావించిన చైనా.. మన ఖండాంతర క్షిపణి 'అగ్ని' పరీక్ష విజయవంతం కావడంతో ఆందోళన చెందుతోంది.

ముక్కలుగా నరికి... సంచుల్లో తరలించి

ప్రొద్దుటూరు : ఇంట్లో నిద్రిస్తున్న ఓ యువకుడిని గొడ్డలితో అతి కిరాతకంగా నరికి.ఆపై శరీరాన్ని ముక్కలు చేసి రెండు సంచుల్లో నింపి.. ఎవరికీ అనుమానం రాకుండా ద్విచక్ర వాహనంలో తరలించి పట్టణ శివారులో పడేసిన ఘటన సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో వెలుగుచూసింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. వైఎంఆర్ కాలనీకి చెందిన నాగరత్నమ్మ అలియాస్ రత్నమ్మ భర్త చాలా ఏళ్ల క్రితం చనిపోయారు.ఆమెకు వెంకట మహేశ్వర రెడ్డి (30) అనే కుమారుడు ఉన్నారు. దాదాపు 20 ఏళ్ల క్రితం పట్టణానికి చెందిన భూమిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆమెకు పరిచయమవడంతో వారు సహజీవనం చేస్తున్నారు. అతను స్వీట్స్ తయారీతో పాటు క్యాటరింగ్ చేస్తుంటాడు. వీరు ముగ్గురూ ఒకే ఇంట్లోనే ఉన్నారు.మహేశ్వరరెడ్డి భారతి సిమెంటు పరిశ్రమలో పనిచేసేవాడు. మహేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డిలకు మధ్యం తాగే అలావాటు ఉంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి డబ్బు విషయంగా వారి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఇంట్లోని మొదటి గదిలో మహేశ్వరరెడ్డి పడుకోగా..మరో గదిలో అనారోగ్యం కారణంగా ఎప్పటిలాగే ఉదయం వరకు మెలకువరాని ఓ ఇంజక్షన్ వేసుకుని రత్నమ్మ నిద్రపోయారు. ఈ క్రమంలో ఇంట్లో బెడ్‌పై పడుకుని ఉన్న మహేశ్వరరెడ్డిని రామచంద్రారెడ్డి గొడ్డలితో నరికి చంపేశాడు. ఆ తర్వాత గొడ్డలి, మరో కత్తితో శరీర భాగాలను ముక్కలుగా చేసి రెండు సంచుల్లో నింపాడు. సోమవారం ఉదయం ఈ సంచుల్ని ద్విచక్ర వాహనంలో పెట్టుకుని వెళ్లాడు.గంట అనంతరం ఇంటికొచ్చి రత్నమ్మకు టిఫిన్ ఇచ్చి వెళ్లాడు. బెడ్, ఇంట్లో రక్తపు మరకలు ఉండటంతో రత్నమ్మ పోలీసులకు చెప్పారు. డీఎస్పీ మురళీధర్, సీఐలు వెంకటరమణ, అబ్దుల్ కరీం, సిబ్బంది వచ్చి ఇంట్లో గొడ్డలి, కత్తి, కొన్ని శరీర భాగాలు గుర్తించారు. శవం కనిపించలేదు.దీంతో ఊరంతా గాలించారు. రామచంద్రారెడ్డి రెండు సంచులతో ద్విచక్ర వాహనంలో వెళుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డవడం పోలీసులు గుర్తించారు. ఆ సంచులను ఎక్కడ దింపాడనేది తెలియలేదు. డ్వాగ్ స్క్వాడ్ కూడా గుర్తించలేదు. సాయంత్రానికి చిన్నశెట్టిపల్లెరోడ్డులోని మైలవరం ఉత్తర కాలువ వద్ద శరీర భాగాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించడంతో డీఎస్పీ,

నాడు ఎమర్జెన్సీ విధించి.. నేడు రాజ్యాంగంపై 'ప్రేమ' నాటకాలా?: మోదీ

దిల్లీ: దేశంలో అత్యయిక స్థితి ఏర్పడి మంగళవారం నాటికి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌లు పెట్టారు.రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలకు ప్రధాని గట్టిగా బదులిచ్చారు. రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి దేశాన్ని జైల్లో పెట్టింది వారేనంటూ హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు."ఎమర్జెన్సీని ఎదిరించిన మహనీయులందరికీ నివాళులర్పించే రోజు ఇది. ప్రజల ప్రాథమిక స్వేచ్ఛను కాంగ్రెస్ ఎలా అణగదొక్కిందో.. ప్రతీ భారతీయుడు గౌరవించే దేశ రాజ్యాంగాన్ని ఎలా తుంగలో తొక్కారో నాటి చీకటిరోజులే మనకు గుర్తు చేస్తాయి. కేవలం అధికారాన్ని కాపాడుకోవడం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలను విస్మరించి దేశం మొత్తాన్ని జైల్లో పెట్టింది. ఆ పార్టీని వ్యతిరేకించిన వారిని హింసించారు. బడుగు, బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని దారుణమైన విధానాలను అమల్లోకి తెచ్చారు" అని మోదీ నాటి పరిస్థితులను గుర్తుచేశారు.

50వ ఏడాదిలోకి 'ఎమర్జెన్సీ'

"నాడు ఎమర్జెన్సీని విధించిన వారికి (కాంగ్రెస్) ఇప్పుడు రాజ్యాంగంపై ప్రేమను వ్యక్తపరిచే హక్కు లేదు. ప్రతికా స్వేచ్ఛను నాశనం చేయడానికి ఎన్నో బిల్లులు తీసుకొచ్చారు. ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజ్యాంగంలోని ప్రతీ అంశాన్ని ఉల్లంఘించారు. నాటి సంకుచిత, కుటిల మనస్తత్వం ఆ పార్టీ నేతల్లో ఇంకా సజీవంగానే ఉంది. రాజ్యాంగంపై తమకున్న అయిష్టాన్ని దాచిపెట్టి వారు ఇప్పుడు నటిస్తున్నారు. కానీ చేష్టల్లో వారి ప్రవర్తనను ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే పదేపదే వారిని తిరస్కరిస్తున్నారు" అంటూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిని ఎద్దేవా చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమి పలుమార్లు రాజ్యాంగం మార్పు అంశాన్ని లేవనెత్తిన సంగతి తెలిసిందే. ఎన్డీయే మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని ఏకపక్షంగా మార్చేస్తారని విపక్ష నేతలు ఆరోపించారు. దీన్ని మోదీ సర్కారు ఎప్పటికప్పుడు కొట్టిపారేసింది. 18వ లోక్‌సభ తొలి సమావేశాల ప్రారంభ సమయంలోనూ రాజ్యాంగ ప్రతులను పట్టుకుని విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. అయితే, ఈ సమావేశాలకు ముందు ప్రధాని మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారు. అత్యయిక స్థితి దేశ చరిత్రపై మాయని మచ్చ అని, నాటి పొరపాటు భవిష్యత్తులో మళ్లీ జరగొద్దని అన్నారు.

గోల్డెన్ న్యూస్ అంటే ఇది.. భారీగా తగ్గుతోన్న బంగారం ధరలు.. తులం ఎంతంటే.?

అమరావతి : బంగారం ప్రియులకు గోల్డెన్ న్యూస్ ఇది.. గత కొద్దిరోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. రూ. 75 వేల మార్క్ అందుకున్న బంగారం ధర.భారీగా తగ్గి రూ. 73 వేల మార్క్ దగ్గర కొనసాగుతోంది.మూడు రోజుల వ్యవధిలో సుమారు రూ. వెయ్యికి పైగా తగ్గింది. ఈ తరుణంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో మంగళవారం బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,240గా ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 72,220 వద్ద కొనసాగుతోంది. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,390 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,370 వద్ద కొనసాగుతోంది. అటు ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,240 వద్ద కొనసాగుతుండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,220గా ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో ఇలా..

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,240గా ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 72,220గా ఉంది. ఇక ఏపీలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇదే ధర కొనసాగుతోంది.

వెండి ధరలు ఇలా..

వెండి కూడా బంగారం బాటలోనే పయణిస్తోంది. గత మూడు రోజులుగా వెండి రూ. 2400 మేరకు తగ్గింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, పూణే నగరాల్లో కిలో వెండి రూ. 91,600 ఉండగా.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 96,100 వద్ద కొనసాగుతోంది.

అలర్ట్..మెగా డీఎస్సీతోపాటు టెట్..సర్కార్ కీలక నిర్ణయం

అమరావతి : మెగా డీఎస్సీతోపాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహించేందుకు ఏపీలోని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్ లో అర్హత సాధించనివారు..ఈ టెట్ ప్రకటన తర్వాత బీఈడీ, డీఈడీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డీఎస్సీతోపాటు టెట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.టెట్, మెగా డీఎస్సీకి ఒకేసారి తేదీల్లో అటుఇటుగా మార్పులు చేసి దరఖాస్తులు స్వీకరించనున్నారు.మొదట టెట్ నిర్వహించి తర్వాత..డీఎస్సీకి రెడీ అయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. తర్వాతే డీఎస్సీ పరీక్ష ఉంటుంది. జులై 1న దీనికి సంబంధించిన ప్రకటనలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు అధికారులు. గత సర్కార్ ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటనను రద్దు చేసి ఆ స్థానంలో కొత్తగా 16,347 పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించనున్నారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్నవారు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కొత్త దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇక నుంచి ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించే అంశంపై కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఏ విద్య సంవత్సరానికి ఆ సంవత్సరం వచ్చే ఖాళీలు, అవసరం మేరకు డీఎస్సీ నిర్వహిస్తే బాగుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వ తేదీ వరకు నిర్వహించిన టెట్ ఫలితాలను నేడు విడుదల కానున్నాయి. ఈ టెట్ కు 2.67 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. 2.35లక్షల మంది పరీక్ష రాసారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫలితాలు విడుదల చేయలేదు.

ప్రయాణికురాలి లగేజీ చోరీ.. రైల్వేకి రూ.లక్ష జరిమానా

దిల్లీ: రైల్వే ప్రయాణికురాలి లగేజీ చోరీకి సంబంధించి ఓ వినియోగదారుల కమిషన్ కీలక తీర్పు వెలువరించింది. సేవల్లో నిర్లక్ష్యం, లోపాలు ఉన్నాయని భారతీయ రైల్వే కు రూ.లక్ష జరిమానా విధించింది.లగేజీ కోల్పోయిన బాధితురాలికి మొత్తం రూ.1.08లక్షలు చెల్లించాలని సంబంధిత జనరల్ మేనేజర్‌ను ఆదేశించింది.దిల్లీకి చెందిన ఓ ప్రయాణికురాలు 2016 జనవరిలో మాల్వా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. ఈ క్రమంలో ఝాన్సీ నుంచి గ్వాలియర్ స్టేషన్ల మధ్య ఆమె బ్యాగు చోరీకి గురయ్యింది. అందులో రూ.80వేల విలువైన వస్తువులు ఉన్నాయని పేర్కొంటూ వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసింది. సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణంతోపాటు ప్రయాణికులు, వారి వస్తువుల భద్రత కూడా రైల్వేదేనని ఆమె వాదించింది.ఈ పిటిషన్‌ను జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విచారించింది. ఫిర్యాదుదారు దిల్లీలో రైలు ఎక్కినందున.. ఇందౌర్‌కు చేరే వరకు అది తమ పరిధిలోకే వస్తుందని పేర్కొంది. అంతేకాకుండా జనరల్ మేనేజర్ ఉన్న ప్రదేశం కూడా తమ పరిధిలోనిదే అని చెప్పింది. లగేజీ కోల్పోయింది మొదలు ఎఫ్ఐఆర్ నమోదు వరకు అనేక చోట్ల తిరగాల్సి వచ్చిందని పేర్కొంది. ఈ వ్యవహారం మొత్తంలో అధికారుల తీరుతో ఆమె అనేక ఇబ్బందులు పడ్డారని, చట్టపరమైన హక్కుల కోసం అనేక వేధింపులకు గురయ్యారని అభిప్రాయపడింది.ప్రయాణికురాలు తన వస్తువుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని, లగేజీ కోసం ప్రత్యేకంగా ఎటువంటి బుకింగ్ చేసుకోలేదని రైల్వేశాఖ చేసిన వాదనను కమిషన్ తోసిపుచ్చింది. ఈ విషయంలో భారతీయ రైల్వే నిర్లక్ష్యం, సేవాలోపం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది.

Jyotiraditya Scindia's dig at Congress

Union minister Jyotiraditya Scindia on Monday took a dig at the Congress by comparing its last three election results with that of the Bharatiya Janata Party (BJP), and said that the grand old party is "jumping unnecessarily".Scindia's comments came as the Opposition created an uproar on the first day of the 18th Lok Sabha session over several issues, including the appointment of BJP leader Bhartruhari Mahtab as the pro-tem Speaker, the alleged irregularities in the NEET UG-2024 examination and the relocation of statutes within the Parliament building complex."The people who are jumping unnecessarily after winning 99 seats (in the Lok Sabha election) need to understand that their combined total seats in the last three elections stand less than the BJP's seats in 2024. Count their 99 seats in the 2024 Lok Sabha elections, count their 56 seats in 2019, and add their 42 seats in 2014; even after this, they have got less than 240 seats," Scindia told news agency ANI.In the recently concluded general elections, the Congress bagged 99 seats, while the opposition INDIA bloc won 234 seats.The BJP emerged as the single largest party, winning 240 seats. It, however, fell short of the simple majority mark of 272 in the 543-strong Lok Sabha.

India's second longest expressway to be built in this route, travel time to reduce by 50%, top speed to be...

Infrastructure plays an important role in driving India's economic growth and overall development. To improve transportation connectivity, the central government is actively connecting major cities under the direction of PM Modi.An expressway project linking Punjab and Gujarat is currently underway. It is expected to reduce the travel time between the two states by half highlighting the government's commitment towards better transportation connectivity. This is the second longest expressway in the country. The National Highway Authority (NHAI) has set a target to complete it by December 2025.The Amritsar-Jamnagar expressway, a 1,316 km long expressway that connects Amritsar, Punjab, and Jamnagar, Gujarat, is almost finished, according to the National Highway Authority (NHAI). This expressway, which will traverse the arid and sandy regions of Haryana, is expected to bring significant advantages to the general people as ell as the move-

